# రొయ్యి పీతగారూ

**తూర్పు గోదావరి జిల్లా జానపద గీతం అని తెలియవస్తోంది. తాడిని తన్నేవాడి తలదన్నేవాడు ఉంటాడు అని అతి సుందరంగా చెపుతోంది ఈ పాట.**

నాచుల యుండే మీసము దువ్వే రొయ్యి పీతగారూ
రొయ్యి పీతకే మొనగాడండీ మట్టగిడస గారూ
మట్టగిడసకీ మొనగాడండీ ఎండ్రకాయ గారూ
ఎండ్రకాయికే మొనగాడండీ నక్కపోతు గారూ
నక్కపోతుకీ మొనగాడండీ కుక్కపోతు గారూ
కుక్కపోతుకీ మొనగాడండీ దుడ్డుకర్రగారూ
దుడ్డు కర్రకీ మొనగాడండీ కత్తుల కామయ్యా
కత్తుల కామయ్యకు మొనగాడండీ బొగ్గుల సూరయ్యా
బొగ్గుల సూరయ్యకు మొనగాడండీ తిత్తుల నాగయ్యా
తిత్తుల నాగయ్యకు మొనగాడండీ కుమ్మరి పాపయ్యా



మాగంటి వంశీ మోహన్ www.maganti.org maganti.org@gmail.com